జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు
ఎడిటర్ : 90520 45435

PUBLISH IN HYDERABADH | సంపుటి : 01 సంచిక : 201 | SANDESHAM TIMES | బుధవారం 17 - 12 - 2025 | SANDESHAM TIMES TELUGU DAILY

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.



## స్టైఫండ్ భారీగా పెంపు

**ట్రైనీ కానిస్టేబుళ్లకు సీఎం చంద్రబాబు శుభవార్త...**

- ట్రైనీ కానిస్టేబుళ్ల స్టైఫండ్ రూ.12,500కు పెంపు
- ఇప్పటివరకు రూ.4,500 గా ఉన్న స్టైఫండ్
- కొత్తగా ఎంపికైన 5,757 మందికి నియామక పత్రాలు అందించిన సీఎం, డిప్యూటీ సీఎం

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు ఏపీ ప్రభుత్వం తీపి కబురు అందించింది. వారి స్టైఫండ్‌ను ప్రస్తుతం ఉన్న రూ.4,500 నుంచి రూ.12,500కు పెంచుతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శాంతిభద్రతల పరిరక్షణకే తమ కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. పోలీసుల గౌరవాన్ని పెంచే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, ప్రజలకు రక్షణ కల్పించే బాధ్యత పోలీసులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన కానిస్టేబుళ్ల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

2 ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హోం మంత్రి

## ధనాధన్ అకౌంట్లోకి డబ్బులు

**ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని బిల్లుల కోసం వెయిట్ చేస్తున్నారా**



- తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం
- హడ్కో నుంచి ప్రభుత్వం రూ. 5 వేల కోట్ల రుణాన్ని సమీకరించింది
- పాత బిల్లులను త్వరలోనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ
- గ్రీన్ చానెల్ ద్వారా ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్లలోకి డబ్బులు

**తెలంగాణ, సందేశం టైమ్స్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పనులను వేగవంతం చేస్తోంది. ఇందుకోసం హడ్కో నుంచి ప్రభుత్వం రూ. 5 వేల కోట్ల రుణాన్ని సమీకరించింది. ఈ నిధులతో నిలిచిపోయిన పాత బిల్లులను త్వరలోనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. వచ్చే మార్చి 31 నాటికి రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లను పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలకు గ్రీన్ చానెల్ ద్వారా ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్లలోకి డబ్బులు నేరుగా వెళ్లనున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పనులు ఇకపై పరుగులు పెట్టనున్నాయి. నిధుల కొరత కారణంగా నిలిచిపోయిన పాత బిల్లులు, కొత్త దశల వారీ చెల్లింపుల కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులను సమీకరించింది. దీనివల్ల ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉన్న లబ్ధిదారులకు పెద్ద ఉపశమనం లభించనుంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం

మిగతాది 2 లో...

## కూల్చివేతలపై సీబీఐ విచారణ జరిపించాలి

**రూ.150 కోట్ల భూమి కోసమే పేదల ఇళ్లను కూల్చారని ఆరోపణ**

- సీఎం చంద్రబాబు, లోకేష్, స్థానిక ఎంపీ, కార్పొరేటర్‌పై తీవ్ర విమర్శలు
- న్యాయస్థానం ఆదేశాలను సైతం పక్కనపెట్టి కూల్చివేశారని ఆగ్రహం

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** విజయవాడ నగరంలోని జోజి నగర్ ప్రాంతంలో ఇళ్ల కూల్చివేశారంటూ వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. కూల్చివేతలకు గురైన బాధితులను పరామర్శించి, వారికి సంఘీభావం తెలిపారు. సుప్రీంకోర్టులో కేసు

మిగతాది 2 లో...



## మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు

- గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై రాహుల్ గాంధీ ఆగ్రహం
- రాహుల్ గాంధీ ఆలోచనలు, పేదల హక్కులు మోదీకి నచ్చవని వ్యాఖ్య
- ఈ పథకాన్ని బలహీనపరచాలని పదేళ్లుగా చూస్తున్నారని ఆరోపణ



**జాతీయం, సందేశం టైమ్స్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) పేరు మార్పుపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి రెండు అంశాలు అసలే గిట్టవని ఆయన అన్నారు. ఒకటి రాహుల్ గాంధీ ఆలోచనలు, రెండోది పేదల హక్కులంటే ఆయనకు ఇష్టం ఉండదని విమర్శించారు. గాంధీజీ గ్రామ స్వరాజ్యం ఆలోచనలకు ప్రతిరూపమే గ్రామీణ ఉపాధి హామీ పథకమని, అలాంటి పేరు మార్పు సముచితం కాదని అభిప్రాయపడ్డారు. ఈ పథకం పేరు మార్పు బిల్లు మహాత్మా గాంధీ ఆలోచనలకు అవమానమని ఆయన అభివర్ణించారు. 2014 నుంచి ఈ పథకాన్ని బలహీనపరిచేందుకు కుట్రలు జరుగుతున్నాయని మోదీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ఈ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు ఏకంగా ఆ పథకాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు.

## మా ఆదివాసీ దేవుళ్ల జోలికొస్తే ఊరుకునేది లేదు

- రెండు విడతల పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయన్న మంత్రి
- ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిందన్న సీతక్క
- పూర్తిస్థాయి నిధులు గ్రామాలకు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించినట్లు వెల్లడి



**తెలంగాణ, సందేశం టైమ్స్ :** మా ఆదివాసీ దేవుళ్ల జోలికి వచ్చినా, మా అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినా ఊరుకునేది లేదని

## ఆ కానిస్టేబుల్ ఉద్యోగంతోనే మా నాన్న మాకు జీవితాన్నిచ్చారు

**కొత్త కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

- శాంతిభద్రతల పరిరక్షణ, మహిళల భద్రతే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- కానిస్టేబుల్‌గా మొదలైన తన తండ్రి ప్రస్థానమే తనకు స్ఫూర్తి అని వెల్లడి
- గత ప్రభుత్వ హయాంలో పెరిగిన గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాలను అరికట్టాలని పిలుపు
- నియామక ప్రక్రియ పూర్తిచేసిన సీఎం చంద్రబాబు, హోంమంత్రి అనితకు అభినందనలు

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** కూటమి ప్రభుత్వం ప్రజల మానప్రాణాల సంరక్షణకు, శాంతిభద్రతల పరిరక్షణకు



అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ముఖ్యంగా మహిళల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్

## అధికార మదంతో వ్యవహరిస్తున్నారు

**కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార గర్వం పెరిగిపోయిందన్న కేటీఆర్**

- ప్రభుత్వ నిధులు, ఇందిరమ్మ ఇళ్లు నేతల సొంత ఆస్తి కాదని స్పష్టీకరణ
- యూరియా కొరతను కప్పిపుచ్చుకునేందుకే కొత్త యాప్ డ్రామా
- బీసీ రిజర్వేషన్లు తగ్గించి రేవంత్ రెడ్డి మోసం చేశారని విమర్శలు
- మరో రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవడం ఖాయం అని వ్యాఖ్యలు

**తెలంగాణ, సందేశం టైమ్స్ :** రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అధికార మదంతో, పెత్తందారీ ధోరణితో వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో

మిగతాది 2 లో...



# మా ఆదివాసీ దేవుళ్ల జోలికొస్తే ఊరుకునేది లేదు

తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ, సమ్మక్క-సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఇలాంటి వాటిని తాము సహించేది లేదని స్పష్టం చేశారు. ఇళ్ల విషయంలో బీఆర్ఎస్ నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో రెండు విడతల్లో ఇప్పటి వరకు 8,566 పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిందని ఆమె అన్నారు. గ్రామాలకు పూర్తిస్థాయి నిధులు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వంపై పోరాటం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పది ఇళ్లయినా ఇవ్వలేదని బీఆర్ఎస్ పార్టీని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నర కాలంలో కొన్ని వేల ఇళ్లను ఇచ్చిందని అన్నారు. మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పేద పిల్లలకు గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలు వస్తే కొందరికి కళ్లమంటగా మారిందని విమర్శించారు. కొంతమంది నీచమైన రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇక ధనాధన్ అకౌంట్లోకి డబ్బులు

ఆర్థిక వనరుల కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం హడ్కో (%ఎఖణజూ%) నుండి రూ. 5 వేల కోట్ల భారీ రుణాన్ని తీసుకుంది. ఈ నిధుల రాకతో ఇళ్ల నిర్మాణ ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల బిల్లులను త్వరలోనే వారి వారి ఖాతాల్లో జమ చేసేందుకు హౌసింగ్ అధికారులు కసరత్తు పూర్తి చేశారు. బేస్మెంట్, స్లాబ్ మరియు ఫినిషింగ్ వంటి వివిధ దశల్లో ఉన్న ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం ప్రతీ సోమవారం గ్రీన్ చానెల్ ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు పంపిణీ చేయనుంది. నిధుల లభ్యత పెరగడంతో.. క్షేత్రస్థాయిలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి నిధులు విడుదల చేయాలని కలెక్టర్లు , ప్రాజెక్టు డైరెక్టర్లకు ఆదేశాలు అందాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు.. అంటే మార్చి 31 నాటికి లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1.48 లక్షల ఇళ్ల పనులు కొనసాగుతుండగా.. ఇప్పటికే 60 వేల ఇండ్లు స్లాబ్ దశకు చేరుకున్నాయి. హౌసింగ్ సెక్రటరీ, కార్పొరేషన్ అధికారులు నిత్యం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లతో సమావేశాలు నిర్వహిస్తూ పనులను పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వం ఈ పథకానికి బడ్జెట్‌లో రూ. 12 వేల కోట్లు కేటాయించింది. హడ్కో లోన్ , భూముల వేలం ద్వారా వచ్చిన నిధులతో కలిపి ఈ మార్చి లోపు రికార్డు స్థాయిలో ఇళ్లను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలనుకునే పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సాయం, పెండింగ్ బిల్లుల విడుదల వార్త ఇప్పుడు లబ్ధిదారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.

## పులివెందుల 'జీవనాడి' యర్రబల్లె చెరువుకు జలకళ

**జలహారతి సమర్పించిన జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి**





**పులివెందుల డిసెంబర్ 16 (సందేశం టైమ్స్):** పులివెందుల మండల ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరింది. మండల జీవనాడిగా భావించే యర్రబల్లె చెరువుకు కృష్ణా జలాలు పరవళ్లుతొక్కుతూ చేరుకోవడంతో ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని పులివెందుల తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి చెరువు వద్దకు చేరుకుని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా జలహారతి సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యర్రబల్లె చెరువుకు మళ్లీ జలకళ సంతరించుకోవడం తనకు చెప్పలేనంత ఆనందాన్ని కలిగిస్తోందని భావోద్వేగంగా తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేసి 1400 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సమస్యలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన నీటిని విడుదల చేయడం అభినందనీయమని లతా రెడ్డి అన్నారు. యర్రబల్లె చెరువు నిండుతుండటంతో ఈ ప్రాంత రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని చెప్పారు. ఈ గొప్ప కార్యానికి శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పులివెందుల రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాలతో తమ మద్దతు ప్రకటించారు. యర్రబల్లె చెరువుకు నీరు చేరడంతో పులివెందుల వ్యవసాయానికి నూతన ఉత్సాహం ఏర్పడిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# కూల్చివేతలపై సీబీఐ విచారణ జరిపించాలి



విచారణలో ఉండగా, డిసెంబర్ 31 వరకు బాధితులకు ఊరట లభించినప్పటికీ, భారీ పోలీసు బందోబస్తు మధ్య ఇళ్లను కూల్చివేయడం దారుణమని అన్నారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ... రూ.150 కోట్ల విలువైన 2.17 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకే ఈ కుట్ర జరిగిందని ఆరోపించారు. చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలోనే నకిలీ పత్రాలు సృష్టించి, 2016లో బ్యాక్ డేట్‌తో ఒక బోగస్ సొసైటీని రిజిస్టర్ చేసి, ఉద్దేశపూర్వకంగా న్యాయపరమైన వివాదాన్ని సృష్టించారని విమర్శించారు. ఈ కూల్చివేతల వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేశ్, స్థానిక ఎంపీ, జనసేన కార్పొరేటర్ హస్తం ఉందని ఆయన ఆరోపించారు. గత 25 ఏళ్లుగా చట్టబద్ధంగా నివసిస్తున్న 42 కుటుంబాలకు చెందిన ఇళ్లను కూల్చివేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు అన్ని అనుమతులు పొంది, బ్యాంకు రుణాలకు ఈఎంఐలు కూడా చెల్లిస్తున్నారని గుర్తుచేశారు. అసలు ఆ భూమి వారిది కానప్పుడు ప్రభుత్వం ఎలా అనుమతులు ఇచ్చిందని ప్రశ్నించారు. ఇది అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నేతలు వివాదాస్పద భూములను గుర్తించి, వాటిపై కేసులు సృష్టించి, కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయసహాయం అందిస్తామని జగన్ హామీ ఇచ్చారు. ఈ అక్రమ కూల్చివేతలకు పాల్పడిన ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ సమస్యను పరిష్కరించి, బాధితులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ ఘటన వెనుక ఉన్న వాస్తవాలు, పెద్దల పాత్ర బయటకు రావాలంటే సీబీఐ విచారణ ఒక్కటే మార్గమని జగన్ స్పష్టం చేశారు.

# ఆ కానిస్టేబుల్ ఉద్యోగంతోనే మా నాన్న మాకు జీవితాన్నిచ్చారు



కల్యాణ్ స్పష్టం చేశారు. కొత్తగా ఎంపికైన 6,100 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు పవన్ కూడా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి తరతమ భేదాలకు తావుండదని, కొత్త కానిస్టేబుళ్లు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పవన్ తన తండ్రిని గుర్తుచేసుకుంటూ భావోద్వేగపూరిత ప్రసంగం చేశారు. "నా తండ్రి కూడా కానిస్టేబుల్‌గానే ఉద్యోగ జీవితం ప్రారంభించారు. పనిలో నిబద్ధత, ఎదగాలన్న బలమైన కాంక్షతో ప్రమోషన్లు పొంది ఏఎస్ఐ స్థాయికి చేరుకున్నారు. ఆ కానిస్టేబుల్ ఉద్యోగంతోనే మాకు జీవితాన్నిచ్చారు, చదివించారు. ఆయన విలువలతో కూడిన ప్రస్థానమే మాకు స్ఫూర్తి. మీలా ఒక కానిస్టేబుల్‌గా ప్రారంభమైన మా నాన్నగారు ఇచ్చిన స్ఫూర్తే నన్ను ఈరోజు మీ ముందు నిలబెట్టింది" అని తెలిపారు. కానిస్టేబుళ్లే పోలీస్ శాఖకు మూల స్తంభాలని, వారి ధైర్యమే శాఖకు జీవమని కొనియాడారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి శాంతిభద్రతలతోనే ముడిపడి ఉందని పవన్ కల్యాణ్ అన్నారు. "ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తమ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు రావడానికి పటిష్ఠమైన శాంతిభద్రతలే కారణమని చెప్పారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు గారు చెప్పేది కూడా ఇదే. శాంతిభద్రతలు కల్పించడంలో మీరే కీలక పాత్ర పోషించాలి" అని సూచించారు. పోలీసులు ధరించే ఖాకీ చొక్కా సమాజానికి రక్షణ కవచం లాంటిదని, దాని గౌరవాన్ని కాపాడాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడి తప్పాయని పవన్ విమర్శించారు. క్రికెట్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ వంటివి గ్రామ స్థాయికి చేరాయని, సైబర్ మోసాలు పెరిగిపోయి అమాయకులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటిత నేరాల నియంత్రణపై కొత్త కానిస్టేబుళ్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఇటీవల కొన్ని తీవ్రవాద జాడలు కూడా బయటపడుతున్నాయని, వాటిపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. 2022లో నోటిఫికేషన్ ఇచ్చి, న్యాయపరమైన చిక్కులు వస్తే గత ప్రభుత్వం పట్టించుకోలేదని, దీనివల్ల అర్హత సాధించిన అభ్యర్థులు మూడేళ్ల విలువైన సమయాన్ని కోల్పోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, హోంమంత్రి వంగలపూడి అనిత పట్టుదలతో న్యాయపరమైన అడ్డంకులను తొలగించి, నియామక ప్రక్రియను వేగంగా పూర్తి చేశామని తెలిపారు. "మీరు ప్రజలకు అండగా ఉండండి, మీకు ప్రభుత్వం అండగా ఉంటుంది" అని భరోసా ఇచ్చారు. ఈసారి ఎంపికైన వారిలో 4051 మంది ఉన్నత విద్యావంతులు, 810 మంది సాంకేతిక కోర్సులు పూర్తి చేసిన వారు ఉన్నారని, వారి నైపుణ్యాన్ని సైబర్ నేరాల నియంత్రణకు ఉపయోగించాలని సూచించారు. ఎంపికైన 5,757 మందిలో 1,062 మంది మహిళలు ఉండటం సంతోషకరమని అన్నారు. ఈ నెల 22 నుంచి వీరికి 9 నెలల పాటు కఠిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

# అధికార మదంతో వ్యవహరిస్తున్నారు



విమర్శించారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ నేతల సొంత ఆస్తి కాదని, అవి ప్రజల సొమ్ము అని ఆయన స్పష్టం చేశారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్‌నగర్ నియోజకవర్గాలకు చెందిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభలో కేటీఆర్ మాట్లాడారు. "కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజలను, ప్రజాప్రతినిధులను చంపేస్తామంటూ బెదిరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ఇందిరమ్మ ఇళ్లు, అభివృద్ధి నిధులు కాంగ్రెస్ నేతల జాగీరు కాదు. లబ్ధిదారులను ఎంపిక చేసే అధికారం రాజ్యాంగం ప్రకారం గ్రామసభలకు, సర్పంచ్‌లకే ఉంటుంది" అని కేటీఆర్ తేల్చి చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఆర్థిక దుస్థితిని ఎద్దేవా చేసిన కేటీఆర్, కొందరు ఎమ్మెల్యేలు నిధుల కోసం ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాస్తున్నారని, మరికొందరు బహిరంగంగానే నిధుల కోసం వేడుకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్యేలకే నిధులు లేనప్పుడు, గ్రామాలకు నిధులు మంజూరు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రూ. 3,500 కోట్లు పొందేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీసీ రిజర్వేషన్లను 24 శాతం నుంచి 17 శాతానికి తగ్గించి బీసీలను మోసం చేశారని ఆరోపించారు. చట్ట ప్రకారం ఈ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే చెందాలని, దానిని అడ్డుకునే అధికారం ఎవరికీ లేదని తెలిపారు. రైతుల సమస్యలపైనా కేటీఆర్ స్పందించారు. కేసీఆర్ హయాంలో ఇంటి వద్దకే రైతుబంధు, ఎరువులు వచ్చేవని, ఇప్పుడు బస్తా యూరియా కోసం రైతులు రోడ్లపై కొట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. యూరియా కోసం ఏర్పడుతున్న పొడవైన క్యూలను దాచేందుకే ముఖ్యమంత్రి 'యూరియా యాప్' అనే డ్రామాకు తెరలేపారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు, రెండున్నరేళ్లలో కూలిపోవడం ఖాయమని, సర్పంచులు తమ పదవీకాలంలో చివరి రెండేళ్లు కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# స్టైఫండ్ భారీగా పెంపు





వంగలపూడి అనితతో కలిసి ఎంపికైన 5,757 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్రం అన్ని రంగాల్లో నష్టపోయిందని, రాష్ట్రాన్ని పునర్నిర్మించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు. అనేక కోర్టు కేసులను అధిగమించి ఈ నియామక ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. మొత్తం 6,100 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా, 6,014 మంది ఎంపికయ్యారని, వారిలో 5,757 మంది శిక్షణకు హాజరయ్యారని వివరించారు. వీరిలో 3,343 మంది సివిల్, 2,414 మంది ఏపీఎస్పీ కానిస్టేబుళ్లు ఉన్నారన్నారు. గతంలో తాను అమలు చేసిన 33 శాతం రిజర్వేషన్ల వల్లే నేడు 993 మంది మహిళలు కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారని గుర్తుచేశారు. గిరిజన ప్రాంతాల నుంచి 183 మంది ఆదివాసీ యువత ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. క్రిస్మస్, సంక్రాంతి పండుగలతో పాటు ఈ నియామకాల పండుగ కూడా అందరిలో సంతోషాన్ని నింపిందని ఆయన వ్యాఖ్యానించారు.

**పారదర్శకంగా నియామక ప్రక్రియ** గత ప్రభుత్వం కేవలం మొక్కుబడిగా నోటిఫికేషన్ ఇచ్చిందని, తాము రికార్డు సమయంలో కేవలం 60 రోజుల్లోనే పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించామని చంద్రబాబు తెలిపారు. అవినీతికి తావు లేకుండా, మానవ ప్రమేయాన్ని తగ్గిస్తూ పూర్తిగా టెక్నాలజీ సాయంతో పారదర్శకంగా ఎంపికలు పూర్తి చేశామన్నారు. డిజిటల్ మీటర్లతో కొలతలు, ఆర్ఎఫ్ఐడీ చిప్‌లతో పరుగు పందెం నిర్వహించి లైవ్‌గా రికార్డ్ చేశామని వివరించారు. రోడ్డు లేదని కానిస్టేబుల్ అభ్యర్థి చెప్పగా, పవన్ వెంటనే స్పందించారు! సందర్భంగా కానిస్టేబుల్‌గా ఎంపికైన ఓ గిరిజన యువకుడు బాబూరావు తన గ్రామానికి రోడ్డు వేయాలని కోరగా, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తక్షణమే స్పందించి అల్లూరి జిల్లా జీకేవీధిలోని వెలుగురాతిబండ-తిమ్మల బండ గ్రామానికి రోడ్డు నిర్మాణానికి రూ.3.90 కోట్లు మంజూరు చేయడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని చంద్రబాబు అన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఇప్పటివరకు పోలీస్ శాఖలో 23,676 ఉద్యోగాలు ఇచ్చానని, రాష్ట్రంలోని 58 వేల మంది కానిస్టేబుళ్లలో దాదాపు 24 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చింది తానేనని గర్వంగా చెప్పారు.

**నేరస్తులపై కఠినంగా ఉండండి** రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారి పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సీఎం హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమర్థవంతమైన పోలీస్ వ్యవస్థకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రెడిక్షన్, ప్రివెన్షన్, ప్రొటెక్షన్ (పీపీపీ) విధానాన్ని అవలంబించాలని సూచించారు. గత పాలనలో శాంతిభద్రతలు ఎంతగా దిగజారాయో వివేకా హత్య కేసు, పాస్టర్ ప్రవీణ్ మృతి కేసులే ఉదాహరణలని విమర్శించారు. గూగుల్ టేకవుట్ వంటి సాంకేతికతతోనే వివేకా కేసులో నిజాలు బయటకు వచ్చాయన్నారు. తాను సైతం నక్సలైట్ల దాడి నుంచి బయటపడ్డానని, ప్రాణాపాయంలోనూ విధినిర్వహణకే ప్రాధాన్యత ఇచ్చానని గుర్తుచేశారు. గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తామని, నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా నిలబెట్టాలని ఆకాంక్షించారు. 'సూపర్ సిక్స్' హామీలను సూపర్ హిట్ చేశామని, 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా సుపరిపాలన అందిస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. అంతకుముందు, వేదికపై ఏర్పాటు చేసిన ర్యాంపుపై నడుస్తూ కొత్త కానిస్టేబుళ్లకు అభివాదం చేశారు. టాపర్లుగా నిలిచిన వారి కుటుంబ గాథల దృశ్యమాలికను చూసి సీఎం చలించిపోయారు.

## మర్వేల్లి ప్రజల నమ్మకానికి రుణపడి ఉంటా"





**సందేశం టైమ్స్ : సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా, ఆందోల్ నియోజకవర్గం, వట్పల్లి మండలంలోని మర్వేల్లి గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిన్నపట్ల మల్లేశ్వరమ్మ 267 ఓట్ల భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ప్రత్యర్థులపై స్పష్టమైన ఆధిక్యతతో విజయం సాధించిన ఆమెకు గ్రామ ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఫలితాలు వెలువడగానే కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచుకుని విజయోత్సవాలు నిర్వహించారు. విజయానంతరం చిన్నపట్ల మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ "గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకానికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. నన్ను ఆదరించి గెలిపించిన ప్రతి కుటుంబానికి హృదయపూర్వక ధన్యవాదాలు. గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం. ఎలాంటి ఆపద వచ్చినా మీ బిడ్డగా మీకు అండగా ఉంటాను" అని పేర్కొన్నారు.

## మేడికుంద సర్పంచ్‌గా యన్ చంద్రకళ ఘనవిజయం




**సందేశం టైమ్స్ : సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా, ఆందోల్ నియోజకవర్గం, వట్పల్లి మండలంలోని మేడికుంద గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యన్ చంద్రకళ (కచూర్ రావు) 400 ఓట్ల భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఎన్నికల ఫలితాల్లో ప్రత్యర్థులపై స్పష్టమైన ఆధిక్యత సాధించిన యన్ చంద్రకళకు గ్రామ ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఫలితాలు వెలువడగానే కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచుకుని విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ యన్ చంద్రకళ మాట్లాడుతూ "గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకానికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. నన్ను ఆదరించి గెలిపించిన ప్రతి కుటుంబానికి హృదయపూర్వక ధన్యవాదాలు. గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం. ఎలాంటి ఆపద వచ్చినా మీ బిడ్డగా మీకు అండగా ఉంటాను" అని పేర్కొన్నారు.

## "చింతకుంట అభివృద్ధే నా లక్ష్యం"

### *109 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ సర్పంచ్‌గా కోల నాగరాజు ఘనవిజయం*



**సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా, ఆందోల్ మండలం, చింతకుంట గ్రామంలో జరిగిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించగా, కౌంటింగ్‌లో కాంగ్రెస్ హవా స్పష్టంగా కనిపించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థులు బరిలో నిలవడం విశేషం. యువకుడు కోల నాగరాజుతో పాటు రిటైర్డ్ పోలీస్ శాఖ ఉద్యోగి మల్లయ్య పోటీలో నిలిచారు. హెూరాహెూరీగా జరిగిన పోటీలో గ్రామ ప్రజలు తమ ఓటు ద్వారా యువ నాయకుడైన కోల నాగరాజుకు పట్టం కట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి కోల నాగరాజు ప్రత్యర్థి మల్లయ్యపై 109 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి చింతకుంట సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఫలితాలు వెలువడగానే గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. విజయానంతరం నూతన సర్పంచ్ కోల నాగరాజు మాట్లాడుతూ "చిన్న వయసులోనే నాపై నమ్మకం ఉంచి గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు. చింతకుంట గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తాను. గ్రామ ప్రజల సేవే నా ధ్యేయం" అని పేర్కొన్నరు

## మంత్రి దామోదరను కలిసిన సర్పంచ్- ఉప సర్పంచ్

- గ్రామ అభివృద్ధికి తోడ్పడి సమస్యలు తీర్చాలి..పైరవీలు ఆపండి..!
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సందేశం టైమ్స్: సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. ఆందోల్ మండలం రాంసాన్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి పైన కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి హనుమంతు 447ఓట్ల మెజారిటీ తో గణ విజయం సాధించి సర్పంచ్ పదవి కైవసం చేసుకున్నారు.గెలిచినా ఆ గ్రామ సర్పంచ్ హన్మంత్. మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ను కలిసిన సర్పంచ్ హనుమంతు,ఉప సర్పంచ్ పృథ్వీ సాగర్ రెడ్డి,రాంసానపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కిషన్ వర్మ,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ ,సాలె కృష్ణా ,అంజా గౌడ్, యువ నాయకులు ,కార్యకర్తలు మంత్రిని మర్యాదక పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం కృషి చేసి గ్రామ ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకూడదన్నారు.

# పూర్వ విద్యార్థినైన నాకు.. కళాశాలతో

# ఎనలేని అనుబంధం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- ఘనంగా ప్రారంభమైన ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకలు..
- తొలి రోజు జరిగిన రైతు సదస్సులు పాల్గొన్న ఎమ్మెల్యే రాము...
- కళాశాల ఆవిర్భావానికి కారణమైన రైతులకు ప్రయోజనకరంగా... రైతు సదస్సు నిర్వహించడం అభినందనీయం: ఎమ్మెల్యే రాము
- రైతాంగ శ్రేయస్సుకు శాస్త్రవేత్తలు నిర్వహించే... కార్యక్రమాలకు అన్ని విధాలుగా సహకరిస్తా: ఎమ్మెల్యే రాము




**గుడివాడ డిసెంబర్ 16 టైమ్స్ పవర్** ఏఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థునైన తనకు కళాశాలతో ఎనలేని అనుభవం ఉందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. కళాశాల ఆవిర్భావానికి కారణమైన రైతులకు ప్రయోజనకరంగా వజ్రోత్సవ వేడుకల్లో రైతు సదస్సు నిర్వహించడం అభినందనీయం అన్నారు. గుడివాడలో ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 16,17,18 తేదీల్లో మూడు రోజులు పాటు జరగనున్న వేడుకల తొలిరోజు రైతు సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, వ్యవసాయ శాస్త్రవేత్తలకు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. సదస్సులో భాగంగా రైతులకు ఉపయోగకరంగా వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. వేడుకల తొలిరోజు రైతు సదస్సులో భాగంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... పూర్వ విద్యార్థినైన నాకు కళాశాలతో ఏనలేని అనుబంధం ఉందన్నారు. చదువు నేర్చుకున్న గురువుల ముందే నేడు స్టేజి మీద నిలబడి మాట్లాడడం గర్వంగా ఉందన్నారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు నేడు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని,పూర్వ విద్యార్థులందరిని కలుపుకుంటూ, అందరి భాగస్వామ్యంతో మూడు రోజులు వేడుకలు కలిగించడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ఆవిర్భావానికి కారణమైన రైతులను గుర్తు పెట్టుకొని, వారికి ప్రయోజనకరంగా రైతు సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. సారవంతమైన నెలలతో... మన ప్రాంతం దేశానికె ధాన్యాగారంగా ఉండేదన్నారు. ప్రస్తుతం కొన్ని ఒడిదుడుకులు ఉన్న, సీఎం చంద్రబాబు పాలన అంటేనే రైతులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు ఉంటుందన్నారు. నేడు నిర్వహించిన సదస్సును రైతులు సద్వినియోగం చేసుకుంటూ, వరికి ప్రత్యామ్నాయ పంటలు, యాంత్రికరణ పై దృష్టి పెట్టాలన్నారు. రైతాంగానికి మేలు చేసే కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చే శాస్త్రవేత్తలకు ఎటువంటి సహాయం కావాలన్నా తాను అందిస్తానన్నారు. భూసారాన్ని పెంచడంతో పాటు లాభసాటి వ్యవసాయంపై రైతాంగం అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషక్ భారతి కోఆపరేటివ్ లిమిటెడ్ ల డైరెక్టర్లు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు, బూరగడ్డ శ్రీకాంత్, ఏఎన్ఆర్ కళాశాల కమిటీ పెద్దలు, వజ్రోత్సవ వేడుకల కమిటీ పెద్దలు,పెద్ద సంఖ్యలో రైతులు, కళాశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఢిల్లీ టూర్ విజయవంతంగా ముగించుకుని వచ్చిన సంగారెడ్డి జిల్లా బిసి జేఏసీ బృందం



**సందేశం టైమ్స్: నారాయణఖేడ్ ఇంచార్జి డిసెంబర్ 16** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు తెలంగాణబీసీ జేఏసీ అధ్యక్షుడు శ్రీ %=%కృష్ణయ్య గారు ఢిల్లీలో బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి తెలంగాణ భవన్లో గల అంబేద్కర్ ఆడిటోరియంలో %స్% 10.12.2025 రోజున సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి సంగారెడ్డి నుండి బీసీ జేఏసీ చైర్మన్ ప్రభు గౌడు అధ్యక్షతన వర్కింగ్ చైర్మన్ గోకుల్ కృష్ణ కన్వీనర్ పట్లోళ్ల మల్లికార్జున పాటిల్ కో కన్వీనర్ సుధాకర్ గౌడ్ ఇట్టి సమాజంలో పాల్గొన్నారు ఈ సమావేశానికి పార్లమెంట్ సభ్యులు నాగరాజు గారు అంబిక లక్ష్మీనారాయణ గారు బీరంమస్తాన్ రావు గారు సత్యనారాయణ గారు రవిచంద్ర గారు పాల్గొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం సంఘీభావం తెలిపారు పార్లమెంటు ప్రైవేట్ బిల్లు పెట్టడానికి ఆమోదం తెలిపారు ప్రభు గౌడ్ మాట్లాడుతూ బీసీలకు42 శాతం రిజర్వేషన్ కచ్చితంగా ఇవ్వాల్సిందని చెప్పారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమూలన బీసీల దక్కాల్సిన ఫలాలుదక్కడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. మొన్నటి స్థానిక ఎన్నికల్లో బీసీలకు సరియైన రిజర్వేషన్ ఇవ్వని కారణంగా సాయి ఈశ్వర చారి అనే సంగారెడ్డి యువకుడు ఆత్మబలిదానం చేసుకున్నాడని ఆయన కుటుంబానికి ఎవరు దిక్కు అని ప్రశ్నించారు ఇకపై యువకులు ఎలాంటి బలిదానాలు చేసుకోకూడదని కోరారు సాయి ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయలు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగి ఇవ్వాలని అన్నారు .

# ఆ పంచాయతీ పోరులో తగ్గేదేలే.. కానీ చివరికి

# ఓటమి.. అనసూయ లింగం ఘనవిజయం



**సందేశం టైం ఉందో నియోజక వర్గం ఇంచార్జ్** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలం పెద్ద రెడ్డి పేట గ్రామపంచాయతీ పోరు సమరం నువ్వా నేనా..! అనే విధంగా కొనసాగిందని చెప్పుకోవచ్చు. ఈ గ్రామం నుండి అంజయ్య.. కుమ్మరి అనసూయ లింగం ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలిచారు. వీరికి మంత్రి దామోదర్ రాజనర్సింహ బరిలో నిలిచిన అంజయ్యను తప్పుకోవాలి అని చెప్పిన నేను బరిలో ఖచ్చితంగా ఉంటానని చెప్పుకొచ్చారు.. ఆయన చేసేదేమీ లేక ఇద్దరిట్లా ఎవరు గెలిస్తే వాళ్లే నా వాళ్ళు అని చెప్పడం జరిగిందని తెలుస్తుంది. ఈ పంచాయతీ పోరులో వీరిద్దరిలో ఎవరు తగ్గినా ఆ పంచాయతీ ఏకగ్రీవం అయ్యేది... కానీ ప్రెస్టేజ్ సవాల్గా తీసుకున్న అంజయ్య వచ్చిన అవకాశాన్ని ఎందుకు వదులుకోవాలి అనుకున్నాడు ఏమో.. వదులుకుంటే మళ్లీ ఈ రిజర్వేషన్ రాదు అనుకున్నాడు ఏమో.? ఎవరు చెప్పినా వినలేని పరిస్థితి ఏర్పడింది. ఇటు గ్రామపంచాయతీ సర్పంచ్ల అధికార పదవి అయిపోయి సంవత్సరం దాటిన ప్రజాసేవ కోసం తన ప్రభుత్వ ఉద్యోగి డిఫెన్స్ లో పనిచేసే ఆర్మీ డిఫెన్స్ కు సైతం రాజీనామా చేసి సంవత్సరం పదవి కాలం ముగిసిన..ఆ గ్రామంలో పలు అభివృద్ధి పనులతో పాటు ప్రజలకు వారి బాగోగులు తెలుసుకుంటూ దగ్గరయ్యారు లింగం.. ఎన్నికల్లో ఇద్దరు కూడా తగ్గేదే లేదంటూ బరిలో ఓరాహెూరీగా నిలిచి జోరుగా ప్రచారం చేశారు. రెండో విడత ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కుమ్మరి అనసూయ లింగం భార్య, రెబల్ కాంగ్రెస్ అభ్యర్థి అంజయ్య పై 386 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. లింగం చేసిన అభివృద్ధి పనులు వారి మంచితనమే వారిని గెలిపించిందని గ్రామస్తులు మాట్లాడుతున్న పరిస్థితి నెలకొంది. ఎక్కడ కూడా తగ్గేది లేదు అవసరమైతే నాకున్న పొలం మొత్తం అన్ని కూడా ఎన్నికల్లో జోరు ప్రచారం చేస్తానని అభ్యర్థి భర్త లింగం అన్నారు. ఎట్టకేలకు ఆదివారం సాయంత్రం సర్పంచ్ కౌంటింగ్ ప్రక్రియ ముగిసాక విజయంతో గర్వంగా బయటికి వచ్చారు. ఈ విజయాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు అంకితమిస్తున్నానన్నారు. మంగళవారం లింగం తన భార్య సర్పంచ్ అనసూజ తో పాటు సంగారెడ్డి పట్టణంలోని మంత్రి నివాసంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి శాలువా పూలమాలతో సన్మానించి మీ ఆశీస్సులతో మీ ముందుకు వెళ్లాం ఇలాగే మీ ఆశీస్సులు మాపై ఉండాలని వారు కోరారు.



# గరుడాద్రి క్షేత్రంలో ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు

- ధనుర్మాసంతో ఆధ్యాత్మికత సంతరించుకున్న ఎదులాబాద్...
- భక్తులకు నిత్యాన్నదానం ఏర్పాటు చేసిన ఆలయ వంశస్తులు...



**ఘట్కేసర్ డిసెంబర్ 16 సందేశం టైమ్స్** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్లోగల ఉత్తర శ్రీవిల్లి పుత్తూరుగా పేరుగాంచిన ఎదులాబాద్ గరుడాద్రి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలు (తిరుప్పావై సేవా కాలం) ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆధ్యాత్మిక చింతన.. మధుర భక్తికి ప్రతీక అయిన ధనుర్మాసం శ్రీరంగనాథుడికి ప్రీతికర మైనది. శ్రీ గోదాదేవి అమ్మవారు శ్రీ రంగనాథుడిని పొందాలని అత్యంత కఠినమైన వ్రతం ఈ నెలలో ఆచరిస్తుంది. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు మంగళవారం మద్యాహ్నం ఆలయ వంశస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ 30 రోజులు శ్రీ మన్నానారాయణుడిని స్తుతిస్తూ సకల వేదసార మైన తిరుప్పావై దివ్యప్రబంధాన్ని వేకువజామున సామూహిక పఠనం చేయడం, దైవారాధనలు, ప్రదక్షిణలు చేయడం సంప్రదాయం. ప్రతిరోజు బ్రహ్మీ ముహూర్తాన తిరుప్పావై దివ్య ప్రబంధాన్ని పఠిస్తారు. ఈ మేరకు ఆలయ వంశస్తుడు పవనాచార్యులు భక్తులకు ధనుర్మాస విశిష్టతక గురించి వివరించారు .అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగు రంగుల లైట్లతో అలంకరించారు. మొదటిరోజు ధనుర్మాసం వ్రతం ఆచరించే భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు...





# అన్నా సాగర్ లో స్వతంత్ర అభ్యర్థి ఘన విజయం



**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల పరిధిలోని అన్న సాగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి, సింగూరి మల్లేశ్వరి, విజయ్ కుమార్ ప్రత్యర్థి (కాంగ్రెస్)అభ్యర్థి పైన 160 ఓట్ల మెజారిటీతో గ్రామ సర్పంచ్ గా, గెలుపొందిన సందర్భంగా సింగూరి మల్లేశ్వరి మాట్లాడుతూ..గ్రామ ప్రజలు నేను స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన వాటి నుండి నా విన్నంటూ ఉండి గెలుపు దిశగా కృషి చేసిన అక్క చెల్లెలకు అన్నదమ్ములకు కార్యకర్తలకు గ్రామ పెద్దలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటానని, గ్రామ అభివృద్ధిలో గ్రామంలోని చిన్న పెద్ద గ్రామ ప్రజలందరు, గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ గెలిపించినందుకు మల్లేశ్వరి విజయ్ కుమార్ సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామ అభివృద్ధి దిశగా కొనసాగిస్తామని.. మాపై నమ్మకం ఉంచి ఈ విజయాన్ని కట్టబెట్టిన దానికి వమ్ము చేసుకోమని,, ఈ ఐదేళ్లలో అన్న సాగర్ గ్రామాన్ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ప్రత్యేక నిధులతో పాటు గ్రామాన్ని అభివృద్ధి తో పాటు ఆదర్శవంత గ్రామంలో సర్పంచ్ సింగూరి మల్లేశ్వరి అన్నారు.

# దొండపాటి చార్లెస్ ఎలైజా కి ఘన సన్మానం



**పెదపారుపూడి డిసెంబర్ 16 సందేశం టైమ్స్** పామర్రు నియోజకవర్గం పెదపారుపూడి మండలం వానపాములలోని ఎస్.ఆర్.ఆర్ %డ% వి.సి.ఆర్ జెడ్.పి. హై స్కూల్ శతాబ్ది వేడుకలలో ఎనిమిది సంవత్సరాలు ఆంగ్ల ఉపాధ్యాయులుగా ప్రావీణ్యతను కనపరిచారు. రాష్ట్రంలోనే మిగతా ఆంగ్ల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయుడిగా పేరు తెచ్చుకున్నారు. అలాగే ఈనాటి కార్యక్రమంలో వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దొండపాడు చార్లెస్ ఎలైజా సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు, పద్మ భూషణ్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, గుడివాడ ఎమ్మెల్యే రాము, పద్మశ్రీ డాక్టర్ ఏఎస్ నారాయణ, హెచ్.ఎం రాఘవేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిగ్రస్తుల ఉద్యమము కార్యక్రమ నిర్వహణకు సమావేశం




**రాజన్నసిరిల్ల డిసెంబర్ 16 సందేశం టైమ్స్ ప్రతినిధి** రవికాంత్ గౌడ్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత ఆధ్వర్యంలో ఎల్సిడిసి లెప్రసీ సర్వే18-12-25 నుండి31-12-25 జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టి వ్యాధిగ్రస్తులు గుర్తింపు ఉద్యమం సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేయనైనది.ఈ కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియం లెప్రే అనే బాక్టీరం వల్ల వస్తుంది.ముఖ్యంగా చర్మానికి, నరాలకు సోకుతుందని,కుష్టి వ్యాధి చాలా నెమ్మదిగా పెరిగి,వ్యాధి లక్షణాలు బహిర్గతం కావడానికి మూడు నుండి ఐదు సంవత్సరాల వరకు పడుతుందని,ఎవరికైనా రావచ్చని,శాపం పాపం కానే కాదని,కుష్టి వ్యాధి ఎండిటి ( బహుళ ఔషధ చికిత్స) ఆరు నెలల నుండి 12 నెలలు పూర్తిగా నయం అవుతుందని, ఈ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి ఎండిటి చికిత్స ఇచ్చినచో కుష్టి వ్యాధి అంగ వైకల్యానికి దారి తీయదని, చికిత్స పూర్తయిన కుష్టి వ్యాధి రోగులలో అంగవైకల్యం ఉంటే శస్త్ర చికిత్స ద్వారా నయం చేస్తారని,కుష్టు వ్యాధి మచ్చలు రాగి రంగు కలిగి, మచ్చల పై స్పర్శ ఉండదు.కుష్టు వ్యాధి చికిత్స కొరకు దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి డాక్టర్ ని సంప్రదించవచ్చని,ఈ కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమము ప్రతి ఆశ, ఏఎన్ఎం ఇంటింటి సర్వే ద్వారా డిసెంబర్ 18 నుండి వరకు కొనసాగుతుందని ప్రజలు ఈ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియ చేసినారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిత,డాక్టర్ నాగేంద్రబాబు, డిపిఎంవోలు చేపూరి శ్రీనివాస్, దేవి సింగ్, డెమో రాజకుమార్ గార్లు పాల్గొన్నారు.

# ఆపదలో అపర సంజీవని 108 - ఉమ్మడి నల్గొండ జిల్లాలో వేలాది ప్రాణాలకు రక్షణగా నిలుస్తున్న సేవలు: ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ సలీం ప్రశంస



**సందేశం టైమ్స్ :** ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ సలీం నేతృత్వంలో 108 అంబులెన్స్ సేవలు ప్రజలకు నిజమైన జీవన తరంగా నిలుస్తున్నాయని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలు, గర్భిణీలకు పురిటి నొప్పులు, గుండె, శ్వాస సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో మొదట గుర్తుకు వచ్చేది 108 వాహనమేనని పేర్కొన్నారు. జిల్లాలో 20 అంబులెన్స్ వాహనాలు, 90 మంది ఈఎంటీలు, పైలెట్లు 24 గంటల పాటు సేవలందిస్తూ గడిచిన 20 నెలల్లో 56,171 మంది బాధితులను ఆసుపత్రులకు తరలించి అనేక ప్రాణాలను కాపాడారని తెలిపారు. ఇందులో 4,236 మంది గర్భిణీలు, 2,737 మంది గుండె, 2,943 మంది శ్వాస సంబంధిత బాధితులు, 5,839 మంది రోడ్డు ప్రమాద బాధితులు, 40,416 మంది ఇతర రుగ్మతలతో ఉన్నవారు ఉన్నారని వివరించారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో 102 సేవలు గర్భిణీ స్త్రీలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ మంది గర్భిణీలను సూర్యాపేట జిల్లా నుంచే ట్రాన్స్‌పోర్ట్ చేయడం జరిగిందని జిల్లా 108 సూపర్వైజర్ శివరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా 108 సూపర్వైజర్ శివరాం, ఉమ్మడి జిల్లా 102 సూపర్వైజర్ షేక్ ఇమామ్ పాషా పాల్గొన్నారు. ప్రజలు అత్యవసర వేళ 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలని షేక్ సలీం పిలుపునిచ్చారు.

# రాష్ట్రపతి శీతాకాల విడిదికి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి




**మేడ్చల్ డిసెంబర్ 16 సందేశం టైమ్స్** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది కోసం నేడు బుధవారం హైదరాబాద్ రానున్న నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని హకీంపేట ఎయిర్ పోర్టును మంగళవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. రాష్ట్రపతి ఈనెల 17న సాయంత్రం 4.25 గంటలకు రానున్న నేపథ్యంలో ఎయిర్పోర్టులో చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలు, తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రపతి హకీంపేట ఎయిర్ పోర్టుకు రానున్న నేపథ్యంలో కీసర ఆర్డీవో ను నోడల్ ఆఫీసర్ గా నియమించామని ఆయన ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యటన సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్టులో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఆధ్వర్యంలో మంచి మొక్కలు, ప్లాంటేషన్ చేయడంతో పాటు రాష్ట్రపతి వెళ్ళే సమయంలో రోడ్లకు ఇరువైపులా అందమైన మొక్కలను ఉంచాలని, ఈ విషయంలో అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు విచ్చేసే రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రముఖులకు సీటింగ్, ఆతిథ్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే ఎయిర్పోర్టుతో పాటు ఆయా ప్రాంతాల్లో అవసరమైన చోట మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందితో పాటు అవసరమైన మందులు, మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి తెలిపారు. రాష్ట్రపతి హకీంపేట ఎయిర్ పోర్టు నుంచి బొల్లారం వెళ్ళే రహదారిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుంతలను పూడ్చివేయడం, కొత్తగా రోడ్డు వేయడం చేయాలని ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా జరిగేలా చర్యలు చేపట్టాలని రోడ్లు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు కలెక్టర్ సూచించారు. హకీంపేట ఎయిర్పోర్టుకు రాష్ట్రపతి వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్ళేంత వరకు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అందు కోసం ముందస్తుగా అవసరమైన సిబ్బందితో పాటు జనరేటర్ను కూడా అందుబాటులో ఉంచుకోవాలని ట్రాన్స్కో ఎస్ఈకి సూచించారు. అలాగే ఎయిర్ పోర్టులో అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచాలని ఫైర్ ఆఫీసర్ ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ పర్యటనలో కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, శామీర్ పేట్ ఎంఆర్ఓ సంయుక్త, ఆర్ అండ్ బిఈఈ శ్రీనివాస మూర్తి, జిల్లా ఉద్యాన శాఖాధికారి శ్రీధర్, తూంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుపల్లి సర్పంచ్‌గా కాలాలి సురేఖ ఘనవిజయం



**సందేశం టైమ్స్ : సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తేది : 16 డిసెంబర్** సంగారెడ్డి జిల్లా, ఆందోల్ నియోజకవర్గం, వట్పల్లి మండలంలోని దరఖాస్తుపల్లి గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాలాలి సురేఖ ఘనవిజయం సాధించారు. ఎన్నికల ఫలితాల్లో ప్రత్యర్థులపై స్పష్టమైన ఆధిక్యత సాధించిన కాలాలి సురేఖ సత్యనారాయణ గౌడ్ గ్రామ ప్రజలు ఘనంగా ఆదరించారు. విజయానంతరం గ్రామంలో సంబరాలు అంబరాన్ని తాకాయి. పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై మిఠాయిలు పంచుకుని ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలాలి సురేఖ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో పక్షపాతం లేకుండా అందరికీ న్యాయం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times3-82, Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508206Gmail : sandeshamtimes@gmail.comWebsite: https://sandeshamtimes.comPublisher : MADDINENI NAGESWARA RAOAddress104, HILLS APARTMENT, Press (Name & Address)SUNDAY PRINTING PRESS3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH-522006